
నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
సోమవారం 02 జనవరి 2023







మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-చేవెళ్ల

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని చేవెళ్లకు చెందిన పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కోరిక మేరకు శాలువాలు, పూలదండలు కాకుండా నోట్ పుస్తకాలను అందజేశారు. బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎగిరే రాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగార్జున రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని వారు తెలిపారు.

ఎమ్మెల్యే గాంధీ కి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ పార్క్ ఫేస్-2 అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రమణి శ్రీరామనేని, సురేష్, రామకృష్ణ, హరినారాయణ, శ్రీనివాస్, ప్రవీణ్, సాయి, వేణు, రాధాకృష్ణ, జగన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపిన గౌతమ్‌గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి శాశనసభ్యులు అరెకపూడి గాంధీ, చేవేల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిలకు హఫీజ్‌పేట్ 109 డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, ముకేందర్, సంజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య

నవతెలంగాణ-తాండూరు

దోమ మండలం ఐనాపూర్‌లో దళిత మహిళ్‌పై అసభ్యకరంగా ప్రవర్తించి, దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత మహిళ(ఆశ వర్కర్) పై మానవత్వం మరిచి ఎంట్రుకలు పట్టుకొని బట్టలు ఉడదిసి కులం పేరుతో దూషిస్తూ బజారులో బహిరంగంగా దాడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు జరగడం దారుణం అన్నారు.

మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పూలబొకే అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన హైటెక్ సిటీలో జరిగిన ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



స్వయం ఉపాధితో రాణించాలి

- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని సాలార్‌పూర్ గ్రామంలో జంగయ్య నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్‌హౌస్‌ను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన యువతీ, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి తోటి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, ప్రియా రమేష్, సర్పంచ్ విజయ శంకర్, మాజీ ఎంపీపీ సుహాలి పంతునాయక్, ఉప సర్పంచ్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో నిధులు స్వాహా!

- సమావేశానికి వచ్చింది 80మంది లోపు
- బిల్లు తీసుకున్నది 400మందికి..
- బోజనాల ఖర్చులంటూ 80వేలు ఓ అధికారి అకౌంట్ లోకి ట్రాన్స్‌ఫర్
- వివరణ అడిగితే పొంతనలేని సమాధానం ఇస్తున్న అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- కార్పొరేటర్ల డిమాండ్



నవతెలంగాణ- మీర్‌పేట్

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బడ్జెట్(డబ్బులు) లేక అభివృద్ధి కార్యక్రమాలకు ఏడాది గడుస్తున్నా బిల్లులు రావడం లేదనేది బహిరంగంగా తెలిసిన విషయం. ఇది నిజం అని నమ్మితే పొరపాటే.. ఎందు కనుకుంటున్నారా... నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు తమ ఇష్టానుసారంగా గుట్టుచప్పుడు కాకుండా ఆఫీస్ నిర్వహణ, ఇతర అవసరాల పేరుతో దర్జాగా వంద ఖర్చుకు వెయ్యి.. వెయ్యి ఖర్చుకు పది వేలు.. పది వేలకు లక్ష రూపాయల చొప్పున బిల్లు తమ అకౌంట్లోకి తీసుకుంటున్నారు. ఏంటనీ అధికారులను వివరణ కోరితే పొంతన లేని సమాధానాలు చెపుతున్నారు. దీంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి పనులకు ఏండ్లు గడిచినా బిల్లులు ఇవ్వడానికి డబ్బులు లేవని చెప్పే అధికారులు ఆఫీస్ నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో అడ్వాన్స్ తీసుకోవడం ఏంటనీ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

స్వచ్ఛ సర్వేక్షన్ సమావేశానికి వచ్చింది 80 లోపు మంది.. బిల్లు రాసింది 400 మందికి..

గత నెల(నవంబర్ 30వ తేదీన) మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛ మీర్‌పేట్ నినాదంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్పీలు, కొంతమంది కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది 70 నుంచి 80మంది (సుమారుగా) పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారికి ఒక టి, రెండు బిస్కెట్లు, చిన్న బాక్సులో పెరుగు అన్నం, పొంగల్ ఇచ్చారు. బిల్లు మాత్రం స్వచ్ఛ సర్వేక్షన్ సమావేశానికి 400మంది వచ్చినట్టు బిల్లులు తీసుకున్నారు. అది కూడా ఓ అధికారి నేరుగా తన అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. నిబంధనల ప్రకారం సమావేశం నిర్వహిస్తున్న సంబంధించిన శాఖ అధికారులు, సిబ్బంది లేదా కమిషనర్ పేరుతో తీసుకొని ఖర్చులు పెట్టాలి. కానీ దానికి విరుద్ధంగా నిబంధనలను లెక్కచేయకుండా ప్రజలు పన్నులు కట్టిన డబ్బులను అధికారులు తమ ఇష్టానుసారంగా ఇలా బిల్లులు తీసుకోవడం ఏంటనీ కొందరు రాజకీయ నాయకులు, కార్పొరేటర్లు విమర్శలు చేస్తున్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ సమావేశం నిర్వహణకు తీసుకున్నారు



స్వచ్ఛ సర్వేక్షన్ సమావేశం నిర్వహణకు డబ్బులు తీసు కున్నారు. ఎంత ఖర్చు పెట్టారు. ఎన్ని డబ్బులు తీసుకు న్నారు. అనేది బిల్లులు ఇచ్చిన తర్వాత చూస్తాం. ఖర్చులు ఎక్కువ అయితే మిగిలిన బిల్లులు ఇస్తాం. తక్కువ ఖర్చు అయితే మిగిలిన డబ్బులు కార్యాలయం అకౌంట్‌లో జమ చేస్తాం. అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా జరిగితే చర్యలు తీసుకుంటాం.

- సిఎచ్ నాగేశ్వర్, కమిషనర్

నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ మున్సిపల్ అధికారులు తమ ఇష్టానుసారంగా నడుచుకుంటున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ సమావేశంలో వచ్చిన వారికి బోజనాలు ఏర్పాటు చేసినట్లు అది కూడా 70మంది లోపు వస్తే 400మంది వచ్చినట్టు రాసి బిల్లులు తీసుకోవడం నేరం. అలా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- ఎం.కరుణానిధి, 14వ డివిజన్ కార్పొరేటర్

మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కోట్ల వెంకటేష్





నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్నూరు (శావుక) కాపు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆమనగల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా కోట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా చెక్కల లక్ష్మణ్, సాయిరాం, గౌరవ అధ్యక్షులుగా లింగంపల్లి రఘు రాములు, ఉపాధ్యక్షులుగా రేగట్టి శ్రీనివాస్, లింగంపల్లి ఆనంద్ కుమార్, జెజ్జాయిల తిరుపతయ్య, కోశాధికారిగా జెజ్జాయిల గిరి, ప్రచార కార్యదర్శులుగా బి.మహేష్, నల్లబోలు సాయికిరణ్, కార్యదర్శులుగా ఎల్.అశోక్, జె.నవీన్, కరుణ సాగర్, ఆకుల వినోద్, దంతాల సురేష్, ఆకుల కిరణ్, సహాయ కార్యదర్శులుగా డి.నరసింహ, ఎస్.సతీష్ కుమార్, నరసింహ, దంతాల మల్లేష్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కమిటీ అధ్యక్షుడిగా జజ్జాయిల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా నాగులపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎస్.సాయిరాం, రాఘవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.జంగయ్య, రఘు నందన్, మదన్ గోపాల్, ఎన్.వెం కటేష్, పెంటయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిన్న శంకర్‌పల్లిలో మల్లన్న కల్యాణం





నవతెలంగాణ-శంకరపల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లిలో ఆదివారం మల్లన్న కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అంతకు ముందు బోనాలు ఊరేగింపుగా ఆలయంకు చేరుకున్నారు. అనంతరం శివసత్తుల అగ్నిగుండ ప్రవేశం తరువాత శివసత్తులు పట్నలు తొక్కారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జగన్‌గౌడ్, గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయనగర్ బస్తి అధ్యక్షునిగా విడం రమేష్, యూత్ అధ్యక్షులుగా కోట పవన్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ బస్తీ, యూత్ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. బస్తి మాజీ అధ్యక్షులు ఏరువ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో బస్తీ నూతన అధ్యక్షుడిగా విడం రమేష్, అధ్యక్షుడిగా కోట పవన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మార్కండేయనగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బస్తీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. బస్తీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే తక్షణం ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బస్తీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం బస్తి పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బాస కృష్ణ, కైరం కొండ శంకర్, చందు, ప్రధాన కార్యదర్శిగా కోట శ్యామ్, కోశాధికారిగా తిరునగరి గోపాల్, సహాయ కార్యదర్శిగా శ్రీరాందాస్ నరేందర్, కార్య నిర్వాహణ కార్యదర్శిగా ధనుంజయను ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా ఏరువ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, విష్ణు, వాసును ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కమిటీ ఉపాధ్యక్షులుగా రావుల నవీన్, మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా మధుగౌడ్, కోశాధికారిగా ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. యూత్ ముఖ్య సలహాదారులుగా భాస్కర్, శీను, రాము, అనిల్‌ను ఎన్నుకున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా రూ.20 లక్షలు ఇవ్వాలి

- అదనపు డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవపై చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్. మహిపాల్ డిమాండ్



నవతెలంగాణ-మర్పల్లి

భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా రూ.20 లక్షలు చెల్లించి, కార్మికుల ఇన్సూరెన్స్‌కు రూ.300 అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న మీసేవ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మాసయ్య అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. పని ప్రదేశంలో భద్రత కల్పించాలని, కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఏండ్లు గాడుస్తున్న నేటికీ భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు నుంచి కార్మికులకు రావాల్సిన పరిహారం రావడం లేదన్నారు. కనీస కూలి వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రమాద బీమా రూ.20 లక్షలు, డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్రతి మండలంలో లేబర్ ఆఫీసు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీ సేవలో ఇన్సూరెన్స్ అప్లై చేసుకుంటే రూ.300 అదనంగా డబ్బులు తీసుకుంటున్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో సిరిపురం గ్రామంలో సీఐటీయూ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు, బాబు, మాసయ్య, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ట్యాంకులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొత్తూరు

ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ నీటి ట్యాంకులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కోడిచెర్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోగల ఖాజీగూడతండాలో చోటు చేసుకుంది. ఎస్సై సయ్యద్ తెలిపిన వివరాలు ప్రకారం... ఖాజీగూడతండాకు చెందిన సభావాత్ రంజ (38) కూలి పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. గతంలో ఇతడు మిషన్ భగీరథలో మూడేండ్ల పాటు పనిచేశాడు. ఇతనికి మిషన్ భగీరథ పనులు తెలియడంతో అప్పుడప్పుడు మిషన్ భగీరథ పనులు మరమ్మతులకు వెళ్లేవాడు. దీంతో తండాలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఖాజీగూడతండాకు చెందిన విస్లావత్ పాండు పిలిచాడు. మరమ్మతులు చేసేందుకు మిషన్ భగీరథ ట్యాంక్ దగ్గరికి వెళ్లి చూస్తుండగా ప్రమాదవశాత్తు అందులో పడి చనిపోయాడు. భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆశ వర్కర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-దోమ

ఆశ వర్కర్‌పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు దోమ ఎస్సై విశ్వజన్ అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ రాములమ్మపై పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన భీమమ్మ శనివారం దాడి చేశారు. బాధితురాలు రాములమ్మ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు విశ్వజన్ తెలిపారు. దాడి జరగడానికి కారణం ఆశ వర్కర్ రాములమ్మ కుమారుడు మూడేండ్ల క్రితం భీమమ్మ కూతుర్ని తీసుకెళ్లిపోయాడు. అప్పటి నుండి తరచుగా వీరిద్దరి మధ్య గొడవలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించలేకపోయారు. ఈ సంఘటనకు కారణం పోలీసులు నిర్లక్ష్యం అని కూడా చెప్పవచ్చు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే తన కూతుర్ని ఇప్పటివరకు తీసుకురాలేక పోయారని భీమమ్మ వాపోయింది.

ఆయా సంఘాల నాయకుల ఖండన

దోమ మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ రాములమ్మపై అదే గ్రామానికి చెందిన భీమమ్మ దాడి చేసింది. ఈ దాడిని ఆశ వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి కే మంగమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హెచ్. సత్తయ్య ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్‌పై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం ఒక ప్రకటనలో వారు డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి ప్రసాద్ కుమార్‌ను కలిసిన పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



నవతెలంగాణ -వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్‌రెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మనోధైర్యమే మనిషికి బలం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని పాలేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శీలమంతుల చంద్రశేఖర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి శశిధర్ రెడ్డి, పురుషోత్తం, జడల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శుభకార్య వేడుకల్లో డీసీసీబీ చైర్మన్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మోత్కుర్ గ్రామానికి చెందిన బోయిని వారి పుట్టువోల్ల పుట్టుపంచల శుభకార్య వేడుకల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నార్మూల్ డైరీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహరెడ్డి, శివ, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- హాజరుకానున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- 52 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-యాచారం

నేడు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఉంటుందని తహసీల్దార్ సూచరిత ఆదివారం ప్రకటనలో తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మండల పరిధి లోని సోమవారం ఉదయం 10:30 గంటలకు 52 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. లబ్దిదారులంతా సకాలంలో హాజరై తమ చెక్కులను తీసుకోవాలని తహసీల్దార్ సూచరిత కోరారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-బంట్వారం

నూతన సంవత్సరం సందర్భంగా వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ బంట్వారం మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సుధాకర్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు ఖాజాపాషా, పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు నర్సింలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాంద్‌ఖాన్‌గూడలో తాగు నీటి సరఫరా ప్రారంభం



- వీఆర్ వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- సర్పంచ్ నౌసు ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మంచాల


మండల పరిధిలోని అస్మత్‌పూర్ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్ గూడలో ఆదివారం వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగటానికి నీటి సరఫరా కేంద్రం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ గొడుగు రాధిక, ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, జపాల్ ఉప సర్పంచ్ బకున మల్లప్ప, యువతరం యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

శిల్పారామంలో సందర్శకుల సందడి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సందర్శకుల తాకిడి అధికసంఖ్యలో ఉంది. ఎంతో ఉల్లాసంగా పిల్లా పాపలతో సందర్శకులు హాజరై సందడి చేశారు. ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముంబై నుండి హాజరై సంగీతనాటక అకాడెమీ అవార్డీ సతీష్ కుమార్ బృందంతో తాళవాద్యకచేరి, రేవతి సుబ్రహ్మణ్యం బృందంచే భరతనాట్య ప్రదర్శన, కుమారి మీథ బృందం చే కథక్ నృత్య ప్రదర్శన, ప్రీతీ మహాపాత్రో బృందం చే ఒడిసి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి.



ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ



- శంకర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్

నవతెలంగాణ-శంకర్పల్లి

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక ఎప్పుడూ ఉంటుందని శంకర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్ అన్నారు. నూతన సంవత్సర 2023 నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆదివారం శంకర్పల్లి మండలం నవతెలంగాణ జర్నలిస్టు జయచంద్ర ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నిష్పక్షపాత్ర వార్తలు అందించడంలో నవతెలంగాణ పత్రిక అగ్రగామిగా ఉందన్నారు. అణచబడ్డ వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో కూడిన వార్తలను అంది స్తూ తెలుగుపత్రికా రంగంలో నవతెలంగాణ మంచి గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలికి తీసి నిఖార్సైన వార్తలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా క్రియాశీలకంగా వ్యవహరిస్తుదని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాడే దినపత్రికగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ- చేవెళ్ల

చేవెళ్ల పట్టణంలోని కేవీఆర్ గ్రౌండ్లో నెల రోజులుగా జరుగుతున్న కవాడీ చంద్రశేఖర్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. చేవెళ్ల, ఆలూరు జట్ల మధ్య ఫైనల్ జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆలూరు జట్టు మొదటి బహుమతి సాధించగా చేవెళ్ల జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ. 50 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 25వేలు బహుమతిగా అందజేశారు. చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి, చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్, సర్పంచి శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు దేవర సమత, ఉపసర్పంచి గంగి యాదయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, టోర్నమెంట్ నిర్వాహకులు బండారి శ్రీకాంత్ రెడ్డి, టిల్లు, అశ్విన్ కుమార్ రెడ్డి, కాజా, నవీన్, అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుత్తి మల్లేష్, శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ లైక్, గోపాల్ రెడ్డి, కవాడీ బాగిరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, మల్గారి రఘుపతి రెడ్డి, అత్తెలి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు





నవతెలంగాణ-తాండూరు

ఆంగ్ల నూతన 2023 సంవత్సరం పురస్కరించుకుని వినాయక ఔట్‌సోర్సింగ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ నిర్వాహకులు వినాయక ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులు విఠల్ నాయక్‌ను సిబ్బంది శాలువా పూల మాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శంకర్ నాయక్, స్లీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్పల్లి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు బోకేలు అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లేశం, డైరెక్టర్ యాదయ్య, ప్రధాన కార్యదర్శి రాచన్న, యూత్ ప్రెసిడెంట్ మధుకర్, నాయకులు గోపాల్ రెడ్డి, మిత్ర, పిర్యా నాయక్, జైసింగ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏకగ్రత, క్రమశిక్షణ ఉన్న ఏకైక క్రీడా విద్య కరాటే



- రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు
- జాతీయ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి
- పలువురికి బంగారు, వెండి పతకాలు

నవతెలంగాణ-తాండూరు

ఏకాగ్రత క్రమశిక్షణ కలిగిన ఏకైక క్రీడా విద్య కరాటే అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం తాండూర్ పట్టణ కేంద్రంలో టైక్వాండో మాస్టర్ దోమ రవికుమార్ ఆధ్వర్యంలో గతవారం రాష్ట్ర స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు శిశు మందిర్ పాఠశాలలో పథకాలు సాధించిన విద్యార్థులకు జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అతిథిగా అభినందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో కరాటే విద్య ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. విద్యతో పాటు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని తద్వారా ఆరోగ్యం ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ వస్తుందన్నారు. తాండూర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అనేక పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా శిశు మందిర్ పాఠశాల యజమాన్యం కరేటే తరగతుల కోసం అనుమతి ఇవ్వడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ అనంత్ రెడ్డి, శిశు మందిర్ పాఠశాల యజమాన్యానికి రాజ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన సంధ్యారాణి, మహాలక్ష్మి, అనంతలక్ష్మి, కీర్తన, అక్షయ, రిషిత, భాను, ప్రసాద్, మణికంఠ, కిషోర్, వర్షిత్, ఆమాన్, రాజేష్, ప్రజ్వల్, చంద్రవేణులకు పతాకాలను తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ అందించారు. శిశుమందిర్ స్కూల్ చైర్మన్ అనంతరెడ్డి, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, బీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జీ, బస్సు మహేందర్, లెక్చరర్ రాము, ముదిరాజ్ జుంటుపల్లి వెంకట్, కల్వ వంశీ రమేష్, అశోక్, సంగమేష్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



వయోవృద్ధులకు చేతి కర్రలు అందజేత



- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-శంకర్పల్లి

మానవతా దృక్పథంతో వయోవృద్ధులకు చేతి కర్రలను అందజేశామని బీఆర్ఎస్ శంకర్పల్లి మండల ఉపాధ్యక్షులు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శంకర్పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో ఆదివారం గ్రామంలోని 100 మంది వయోవృద్ధులకు, వికలాంగులకు తనవంతు సాయంగా చేతి కర్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'మానవ సేవే మాధవ సేవ' అని వృద్ధులు నడవలేని స్థితిలో ఉన్నప్పుడు వారికి తోడుగా చేతికి కర్రలు అవసరమని అందువల్ల వారికి అందించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి, రవీందర్ రెడ్డి, మాణిక్యం, జంగయ్య, బిపాల్, మహేందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు



- కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పోగుల ఆగయ్యనగర్ (మక్త) దగ్గర ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ఉన్నతిని చేకూర్చే చేతి కళగా ముగ్గులను గుర్తించి కొమిరిశెట్టి ఫౌండేషన్, విజేత సూపర్ మార్కెట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని అన్నారు. ధనుర్మాసం మొదలుకుని మహిళలు ఉదయాన్నే ఇంటి ముందు రంగవల్లులు తీర్చిదిద్దుతారని ఈ పోటీల వలన మహిళలలో దాగివున్న సృజనాత్మకత వెలికి వస్తుందన్నారు. ఈ విధమైన పోటీలు శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో నిర్వహించారని తెలిపారు. ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు ప్రోత్సాహక బహుమతులను విజేతలకు అందజేశారని తెలిపారు. పోటీలలో న్యాయనిర్ణేతలుగా విజయలక్ష్మి, టి.వరలక్ష్మి వ్యవహరించారు. స్థానిక మహిళా నాయకురాళ్ళు భీమమ్మ, మాధవి, లలిత, పద్మ తదితరులు ఫెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేంవంత్‌రెడ్డికి శుభాక్షాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



నవతెలంగాణ-షాబాద్

పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి, అనంతరం పలు ఆయలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలుఎ తెలుపుకున్నారు.

రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు సున్నపు వసంతం, స్వామి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరీశ్వర్, జంగయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎంపీపీ కొడుకు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బషీరాబాద్

మండలానికి చెందిన ఎంపీపీ కరుణ అజయ్‌ప్రసాద్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అజయ్ ప్రసాద్ దంపతుల కుమారుడు సాయి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వాములకు, మండలానికి చెందిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌గుప్తా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ధరూర్

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌గుప్తా జన్మదిన వేడుకలు ఆదివారం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్‌గుప్తా ఎమ్మెల్యేను కలిశారు. ఆయనకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఎమ్మెల్యేకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాజాపూర్ యువ నాయకుడు శ్రీశైలం జ్ఞాపికను అందజేశారు.

మైలారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మైలారం గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతుముదిరాజ్ సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రాములునాయక్, సర్పంచ్ రాజునాయక్, ఎంపీటీసీ రాములు నాయక్, కుల్కచర్ల ఎంపీపీ, ఎంఈఓ హరిచందర్, బోయిన సురేందర్ ముదిరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతునాయక్, మాటూరు నర్సింలు ముదిరాజ్, నర్సింగ్ నాయక్, రత్నయ్య, గోపాల్ నాయక్, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్ నివాళి అర్పించిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలంలోని పడమటి తండా గ్రామపంచాయతీలోని తాలగుట్టకు గ్రామానికి చెందిన సభావత్ భాస్కర్‌నాయక్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. అతని మృతదేహానికి మార్కెట్ కమిటీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి నివాళి అర్పించారు. బాధిత కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి కృష్ణనాయక్, పుల్యానాయక్, రతన్‌నాయక్, జబ్బార్, మేగ్య, పాండు, గ్రామపంచాయతీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు లీగల్ అవేర్నెస్ సర్వీసెస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ ఎస్పీ కోర్టులో సర్వీసెస్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్ ఉజ్జల్ భూజియన్ ప్రారంభించనున్నారు.

నేడు చేవెళ్ల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ అభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్తలు వామనాచారి పూజారి శ్రీకాంత్ శ్రీపాద మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారికి ఉదయం నాలుగు గంటలకు అభిషేకం, ఐదు గంటల నుంచి అర్చన ఉత్తర ద్వారం దర్శనం కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం 10:30 వరకు గరుడసేవ ఉంటుందని వివరించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్తలు విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి ఫైండ్ల గోపాల్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

- ఫైండ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-చేవెళ్ల

ఫైండ్ల గోపాల్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం నుంచి కొండా వెంకట్ రంగారెడ్డి(కేవీఆర్) గ్రౌండ్‌లో ప్రారంభం కానుందని నిర్వాహకులు ఫైండ్ల మధుసూదన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫైండ్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ క్రికెట్ జట్లకు మాత్రమే అవకాశం ఉందన్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ. 30వేలు అని, ఎంట్రీ ఫీజు రూ. 2500 ఉంటుందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను చేవెళ్ల నియోజకవర్గ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'దళిత మహిళపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి'



నవతెలంగాణ-పరిగి

దళిత మహిళను వివస్త్ర చేసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దళిత మహిళ ఎర్ర రాములమ్మ కుమారుడు అదే గ్రామానికి చెందిన అగ్రకుల అమ్మాయిని వివాహం చేసుకున్నాడని తెలిపారు. అదే కక్షతో రాములమ్మపై దాడి చేసినట్టు తెలిపారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'బైరి నరేష్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలి'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అయ్యప్పపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర నేత కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో చందానగర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారి కృష్ణ, బాలాజీ, నూనె సురేందర్, విజయకుమార్‌రెడ్డి, శివసేన నాయకులు బెజగం కేశవులు, పగడాల వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ చారి, హరి, రాగూర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు



- వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి
- ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తులో భాగంగా 62 వాహనాలు సీజ్ చేసినట్టు తెలిపారు. 365 ఎంవి ఆక్ట్ కేసులు, 46 స్పీడ్ గన్ కేసులు, 35 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. 5 పిట్టీ కేసులు, 10 ఓపెన్ బుజింగ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా బందోబస్త్ నిర్వహించిన పోలీస్ సిబ్బంది, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. సిబ్బంది పాల్గొన్నారు.

'బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

దోమ మండలం ఐనాపూర్ గ్రామంలో దళిత మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. మహిపాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆనంద్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఎర్రోళ్ల ఆనంద్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొందతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత మహిళ (ఆశా వర్కర్) రాములమ్మపై పలువురు దాడి చేశారని అన్నారు. వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాములు, నర్సమ్మ శ్రావణి, సమంత, కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, భిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మైసిగండి ఆలయంలో శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆమనగల్

నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా ఆదివారం టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2023వ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకు లు మాదారం యాదగిరి శ్రీనివాస్‌గౌడ్‌ను సాంప్రదాయ బద్ధంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. అదేవిధంగా నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలకు చెందిన సందర్శకులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజ్యసభలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-తలకొండపల్లి

రాజ్యసభ్యులను హైదరాబాద్ వారి నివాసంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కలిశారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బడుగుల లింగయ్యయాదవ్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య యాదవ్, విద్యాసాగర్, శ్రీనివాసులు, కనకయ్య, ఆలయ డైరెక్టర్ బుచ్చిరెడ్డి, యువనాయకులు మహేష్ పాల్గొన్నారు.

ప్రతీ ఇంట్లో ఆడపిల్ల ఉంటే ఆనందం

- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లిలో ప్రైమరీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆశీర్వదించారు. కార్యక్రమంలో దోమ వైస్ ఎంపీపీ మల్లేషం, బీఆర్ఎస్ మండలాధ్య క్షులు గోపాల్ గౌడ్, సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ రాములు, ఉప సర్పంచ్ రఫీక్ పాషా, మైనార్టీ నాయకులు షఫీ, సంఘయ్య యాదవ్, మోహిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- గెలుపోటములను సమానంగా స్వీకరించాలి
- కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



నవతెలంగాణ-గండిపేట్

యువత క్రీడల్లో రాణిస్తూ.. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ సూచించారు. అదివారం గంధంగూడ మొదటి డివిజన్ బైరాగిగూడలో బ్రిమిటీ సురేష్ జ్ఞాపకార్థంతో క్రికెట్ టోర్నమెంట్‌ను బీఎంఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించారు. హైదర్షాకోట్ యువ కార్పొరేటర్లు షాపూరం శ్రీనాథ్‌రెడ్డి, మంద రవీందర్‌రెడ్డితో పాటు యువకులు పోటీల్లో పాల్గొన్నారు. 6 టీంలు పాల్గొన్నాయి. కార్పొరేటర్లు శ్రీనాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి టీంలు మొదటి స్థానంలో నిలిచినట్టు నిర్వహకులు తెలిపారు. రెండు స్థానంలో బైరాగిగూడ యువత టీం నిలిచినట్టు చెప్పారు. విజేత టీంలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, రా జీరెడ్డి, కార్పొరేటర్ చంద్రశేఖర్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారంతో బడిని అభివృద్ధి చేస్తాం

- కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి
- అదనపు గదుల నిర్మాణానికి శ్రీకారం



నవతెలంగాణ-గండిపేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహం, దాతల సహకారంతో సర్కారు బడిని మరింత అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. అదివారం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ ఐదవ వార్డులోని ప్రభుత్వ పాఠశాల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌండ్ టేబుల్ వారి ప్రాజెక్టు సహకారంతో అదనపు గదులు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పిస్తామన్నారు. స్కూల్‌ను పరిశుభ్రతతో పాటు ఆరోగ్యమైన వాతవరణంలో పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమలో హెడ్‌మాస్టర్ బల్వంత్‌రెడ్డి, ప్రయివేటు సంస్థల నిర్వహకులు లక్ష్మీ నిర్మల, కో-ఆర్డీనేటర్ నితిన్, చైర్మెన్ అనిల్‌కుమార్, సాంభశివరావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు



నవతెలంగాణ-గండిపేట్

కొత్త ఆశలతో న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టాలని ఖానాపూర్ మాజీ సర్పంచ్, చర్చి అధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. అదివారం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ చర్చిలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ క్రైస్తవులు, సంఘం పెద్దల ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. అందరూ బాగుండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. చర్చిలో చిన్నారులకు క్విజ్ పోటీలు, ప్రదర్శనలు, ఆట-పాటలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘం కార్యవర్గ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చర్చి ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ, సభ్యులు, ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసి కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-గండిపేట్

న్యూ ఇయర్‌ను సందర్భంగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును గుడిమల్కాపూర్ మాజీ చైర్మెన్, కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ హయంలో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఉద్యమకారుల పోరాటంతోనే రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజారోగ్యం పట్ల మంత్రి హరీశ్‌రావు చేస్తున్న సేవలు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అకాష్ పాల్గొన్నారు.

మణికొండలో న్యూ ఇయర్ వేడుకలు





నవతెలంగాణ-గండిపేట్

ప్రతి ఇంట్లో విజయాలను సాధించాలని బీఆర్ఎస్ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. అదివారం కార్యకర్తలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... న్యూ వేడుకలను సంతోషంగా చేసుకుని కుటుంబంలో అనందాన్ని నింపాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో విభిన్న అలోచనలు, అశయాలతో ముందకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతీ సంక్షేమ పథకం పేదలకు అందేలా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అదే స్ఫూర్తితో భవిష్యత్‌లో ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగం కావాలన్నారు. కాలనీవాసులతో కలిసి న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు.

కోకాపేట్‌లో ఘనంగా అయ్యప్ప పూజ



నవతెలంగాణ-గండిపేట్

కోకాపేట్ గ్రామంలో అయ్యప్ప పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. కావాలి మహేందర్ గురుస్వామి అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజకు పెద్ద ఎత్తున స్వాములు హాజరయ్యారు. పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులను శాలువ, పూలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-గండిపేట్

టీఆర్‌టీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర నూతన క్యాలెండర్, డైరీని విద్య శాఖ మంత్రి పి. సబితాఇంద్రారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కావాలి అశోక్‌కుమార్, కటకం రమేష్ ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము లోకేశ్వర్, జామ కుశాల్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4

వికారాబాద్

సోమవారం 02 జనవరి 2022



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు సామెల్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-మహేశ్వరం

చిన్నారులను ఆశీర్వదించిన కేఎంఆర్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ కుమారుని, కుమార్తెల నూతనపట్టు వస్త్రాలంకరణలో పాల్గొని చిన్నారులను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఆశీర్వదించారు. కార్యక్రమంలో దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, పరిగి పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, యువనాయకులు శశిధర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్, వెంకటయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ నాయకుడి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-శంషాబాద్

రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్ల సంఘం సలహాదారు సీఐటీయూ నాయకులు డి. నాగేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం శంషాబాద్‌లోనీ ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కార్మికుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పీఆర్టీయూ తెలంగాణ రంగారెడ్డి జిల్లా శాఖ 2023 నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. విద్యారంగా అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య, పత్రిక సంపాదకులు పున్ రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కే కేశవులు, ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి, జిల్లా బాధ్యులు, వివిధ మండల శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తోట గిరియాదవ్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ తదితరులు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో తోట గిరియాదవ్, నిట్ట నారాయణ తదితరులు ఎమ్మెల్యేకు పూల మొక్కలు అందజేసి పూలమాలలు శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, చలమంద గౌడ్, కండె భాస్కర్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



- బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు అంజిలయ్య

నవతెలంగాణ-బంట్వారం

నూతన సంవత్సరం సందర్భంగా వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు, ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్‌కు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు పంజుగుల అంజిలయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

'ఏసుక్రీస్తు ప్రేమ సరైన మార్గం'



నవతెలంగాణ- తాండూరు రూరల్

యేసు క్రీస్తు ప్రేమ సరైన మార్గం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చర్చికి వచ్చే విశ్వాస మహిళలకు పాస్టర్ కత్తి విక్టర్ మోజేష్ గౌడ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రార్థన మందిరానికి వచ్చే వారికి కానుకగా బట్టలు అందజేశామన్నారు. కార్యక్రమంలో పాస్టర్ అశోక్ కుమార్ తదితరులున్నారు

తవ్వి వదిలేశారు



- నెలరోజులైనా మోక్షం లేని డ్రయినేజీ
- రాకపోకలకు తప్పని ఇబ్బందులు
- పోల్కంపల్లి-అనాజపూరు లింకు రోడ్డులో నిలిచిన రాకపోకలు
- పట్టించుకోని గ్రామపంచాయతీ పాలకవర్గం

వెంటనే గోతిని పూర్చాలి



డ్రయినేజీ పైప్లైన్ కోసం తీసిన గోతిని వెంటనే పూడ్చి రాకపోకలకు అనువుగా మార్చాలని కాంగ్రెస్ నాయకులు గూడెం శ్రీనివాసు డిమాండ్ చేశారు. ఈ మార్గంలో ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఇక్కడ వరకు వచ్చిన వా హనదారులు విషయం తెలుసుకొని వెనక్కి తిరిగి వెళ్ళి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రా మపంచాయతీ పాలకవర్గం చొరవ చూపి డ్రైనేజీ కోసం తీసిన గోతిలో పైప్‌లైన్ వేసి పూడ్చి వేయాలని కోరారు.

కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

డ్రయినేజీ కోసం ఉన్న రోడ్డు మార్గాన్ని తవ్వి వదిలేశారు. పైపులైను వేస్తామని మరిచారు. నెలరోజులుగా ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. డ్రయినేజీ కోసం తీసిన గోతులు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. దాంతో పోల్కంపల్లి అనాజ్ పూర్ లింకు రోడ్డు మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టినట్లు వ్యవహరిస్తుంది. పోల్కంపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం వద్ద కల్వర్టు, డ్రయినేజీ పైప్ లైన్ కోసం దారికి అడ్డంగా తీసిన గోతి పోల్చకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు నెల రోజులుగా గోతులు తీసి పైప్లైన్ పడేసి చేతులు దులుపుకున్నారు. డ్రయినేజీ కోసం తెచ్చిన పైపులు గోతిలో వేసి కూర్చల్సిన బాధ్యతను పాలకవర్గం మరిచింది. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గోతి తీసిన విషయం తెలియక అక్కడి వరకు వచ్చిన వాహనదారులు తిరిగి వెనక్కి మలుపుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా ఈ మార్గంలో అనాజ్ పూర్ రోడ్డుకు లింకు రోడ్డుగా కొనసాగుతోంది. చుట్టూ తిరిగి పోవడం కన్నా ఈ మార్గంలో వెళ్లడం వల్ల దూర భార తగ్గుతుంది. సుమారు నెలరోజుల నుంచి పనుల్లో నిర్లక్ష్యం వహించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



యాదయ్య మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటు





- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి
- ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి

నవతెలంగాణ-యాచారం

కాగ్రేడ్ మండల యాదయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. యాదయ్య భౌతిక కాయానికి సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదయ్య పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కట్టుబడి పని చేశాడని గుర్తు చేశారు. నవతెలంగాణ దిన పత్రికలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. వాళ్ల కుటుంబమే సీపీఐ(ఎం) అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) భరోసా నిచ్చింది. ఇప్పటికీ వారి కుటుంబ సభ్యులు పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పెరు మాండ్ల అంజయ్య, సిహెచ్ జంగయ్య, నాగిళ్ల శ్యాంసుందర్, శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి జగన్, డి కిషన్, నాయకులు ప్రకాష్ కారత్, బాయికాడ శంకర్, నాంపల్లి చంద్రమౌళి, తులసి, నరసింహ, ఎం మహేందర్, గౌర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఎంఎంపీఎల్ రెండో రౌండ్ ప్రారంభం


- బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ యువజన విభాగం అధ్వర్యంలో జరుగుతున్న మంచాల మం డల ప్రీమియం లీగ్ మ్యాచ్‌లు రేపటి నుండి రెండో రౌండ్ ప్రారంభమవుతుందని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త తెలి పారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడు తూ ఎంఎంపీఎల్‌లో మొత్తం 80 జట్లు పాల్గొంటున్నా యని, ఈ రోజు మొదటి రౌండ్ పూర్తి అవుతుందని, 80 జట్లలో 40 జట్లు ఓడి పోగా 40 జట్లు ఉంటాయని, ఈ జట్లకు రేపటి నుండి రెండవ రౌండ్ ప్రారంభం అవుతుందన్నారు. క్రీడా కారులు సమయానికి పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, పీఏసీ ఎస్ చైర్మన్ బస్సు పుల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోథ్ బహదూర్, నాయ కులు చిందము రఘుపతి, కందాల శ్రీశైలం, జపాల్ ఉపసర్పంచ్ బకున మల్లప్ప, ఇటుకల ప్రకాష్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, బుస్సు ప్రవీణ్ రెడ్డి, యాద గిరి గౌడ్, చీర వంశీ, రావుల ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

'మా ధైర్యం కేఎంఆర్'



నవతెలంగాణ- దోమ

మండల పరిధిలోని బొంపల్లిలో మైనార్టీ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, యువకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ రాములు ఉపసర్పంచ్ రఫీ, పాషా, షఫీ, షేరాన్, మోహిన్ పాషా, ఖలీల్, మో హిజ్, ముబేర్ ఖాన్, మూవీస్ బుక్క పాష, ఆసిఫ్ ఖాన్, గ్రామ మైనార్టీ యువనాయకులు పాల్గొన్నారు.

భూ పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి



- జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రామస్వామి, ఎం.ప్రభు లింగం

నవతెలంగాణ-చేవెళ్ల

భూ పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి, ఎం.ప్రభులింగం అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామశాఖ కార్యదర్శి వెంకట్ రెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా జాలగూడెంలో గ్రామశాఖ కార్యదర్శి అంజిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 98 వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రామస్వామి, ఎం.ప్రభులింగం హాజరై సీపీఐ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1925 డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని కార్మికుల కోసం కర్షకుల కోసం పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం వెన్నంటి ఉండి నిరంతరం పోరాటం చేసేది ఒక్క ఎర్రజెండా అని వారు పేర్కొన్నారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు భూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు జే అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ మక్బుల్, గీతపని వాళ్ళ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, రాములుగౌడ్, మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి.మల్లేష్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, సాయిలమ్మ, విజయమ్మ, మీనాక్షి, నిర్మల, లలిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్
- అమలు అవుతున్న అత్యుత్తమ పథకాలలో రైతుబంధు ఒకటి
- గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తలకొండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కుమ్మరి శంకర్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ఆయా గ్రామాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరిగే విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆసరా పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, వికలాం గు లు, ఒంటరి మహిళలు సీఎం కేసీఆర్ ను తమ తోబుట్టువుగా భావి స్తున్నా రన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబా రక్‌తో పేదకుటుంబాలకు పెద్దదిక్కు గా మారారన్నారు. వ్యవసాయాన్ని దండగా అన్న ప్రాంతాలు మిషన్ కా కతీయతో నేడు పండగలా మారాయ న్నారు. ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు తదితర వ్యవసాయ అనుబంధరంగ పథకాల తో బీడులు వారిన పొలాలు నేడు పచ్చని పంటలతో కళ కళలాడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పదో విడతగా గత నెల 28వ తేదీ నుంచి సాగు పెట్టుబడి కోసం రైతు బంధు సహాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని, అందుకోసం ప్రభుత్వం రూ.7,600 కోట్లు విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. నియోజక వర్గం లో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.9.40 కోట్లు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని అందుకే దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్‌ను స్వాగతిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ విజయఢంకా మోగిస్తుందని కుమ్మరి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



- ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్

నిరుపేద కుటుంబాల పాలిట సీఎం సహా యనిధి వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన వరికుప్పల జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈవిషయాన్ని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన ఆయన ఆదివారం జంగమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్‌ఓసీ చెక్కును సర్పంచ్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలి



- ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ చీరాల రమేష్

నవతెలంగాణ-మంచాల

క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడుతూ తోటి క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ చీరాల రమేష్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో జరుగుతున్న ఏపీఎల్ 2 క్రీడోత్సవాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో క్రీడోత్సవాలు నిర్వహించడం మంచి పరిణామమని, గత సీజన్లో ఏపీఎల్ 1లో 14 జట్లు పాల్గొనగా, ఈ సంవత్సరం ఏపీఎల్2లో 21 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ ఆటలు ప్రతి రోజూ ఉండవని ఆదివారం మాత్రమే ఉంటాయని, ఈ రోజు జరిగినవి 2వ ఆదివారం ఉంటాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడుతూ తోటి కళాకారులకు ఆదర్శంగాఉంటూ క్రీడోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్, మాజీ మండల కో ఆప్టెడ్ సభ్యులు ఎండీ సలాం, క్రీడల నిర్వహకులు ఎండీ. జానీ పాషా, గ్రామస్తులు గుడ్డీ మల్లచంద్రయ్య, మార బుగ్గ రాములు, చిందము జంగయ్య, మారసురేష్, మానుపాటి వెంకటేష్, ఏన్నుదల సురేష్ తదితరులు ఉన్నారు.